పోలింగ్ బూత్‌ల్లో ఏర్పాట్లు

బెజ్జూర్: నాగెపల్లిలోని పోలింగ్ బూత్‌లో నంబరు రాస్తున్న పేంటర్

బెజ్జూర్, అక్టోబర్ 1 : ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు బుధవారం సూపర్‌వేజర్ అచ్చుత్‌రావు మండలంలోని ఆయా గ్రామాల్లో పోలింగ్ బూత్‌ల్లో వసతుల ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని కుశ్నపల్లి, సోమిని, మొగవెల్లి, నాగెపల్లి తదితర బూత్‌లలో బీఎల్‌వోలను కలిసి రిపోర్టును సేకరించారు. అదేవిధంగా వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్‌కు అప్లయ్ చేసుకునేందుకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఓటరు జాబితాలను పరిశీలించి మృతుల వివరాల జాబితాను సిద్ధం చేసుకోవాలన్నారు. బూత్‌లలో కరెంట్, నీటి వసతి, ర్యాంప్‌లు తదితర వసతులను పరిశీలించారు. బూత్‌లకు నంబర్‌లు వేయించారు. మండలంలోని 29 బూత్‌ల్లో వసతులను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట బీఎల్‌వోలు ఉన్నారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగింత

సిర్పూర్(టీ), నవంబర్ 1: సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన సెల్‌ఫోన్‌ను ఎస్ఐ దీకొండ రమేశ్ బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితుడు డోంగ్రి కుషాబ్ రావ్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులు ఎవరైనా సెల్‌ఫోన్‌ను పొగొట్టుకున్నట్లైతే సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలను పొందుపర్చాలని సూచించారు. రికవరీ చేసిన సెల్‌ఫోన్ విలువ సుమారు రూ .11వేల వరకు ఉంటుందన్నారు.

పూర్వ విద్యార్థికి సన్మానం

పెంచికల్ పేట్, నవంబర్ 1: నేవీ ఉద్యోగం సాధించిన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి డబ్బుల రాకేశ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని హెచ్ఎం విజయనిర్మల అన్నారు. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థి రాకేశ్‌కు పుష్పగుచ్ఛంతో బుధవారం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ చదివిన విద్యార్థి నేవీకి ఎంపికవడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, షేక్ బడే సాహెబ్, సుజాత, నగేష్, కళావతి, విజయ్ కుమార్, రమాదేవి , భారత రత్న, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ సాయి తేజ, సాదియా తదితరులున్నారు.

కుశ్నపల్లిలో వైద్య శిబిరం

బెజ్జూర్, నవంబర్ 1 : మండలంలోని కుశ్నపల్లిలో బుధవారం పెంచికల్ పేట వైద్యాధికారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 44 మందికి పరీక్షలు నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న 11 మంది రక్త నమూనాలు సేకరించారు. ఆయా సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రక్త నమూనాలు సేకరించిన వారి రిపోర్ట్‌లు రాగానే వారికి సంబంధించిన వైద్యం అందిస్తామని హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు పేర్కొన్నారు. ఈ శిబిరంలో స్థానిక సర్పంచ్ వడ్డెపల్లి లావణ్య, ఎంఎల్‌హెచ్‌పీ సంతోశ్, ఆశా వర్కరు విజయ, కార్యదర్శి వెంకట్ రావు, వడ్డెపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

144 సెక్షన్ అమలు

సిర్పూర్(టీ), నవంబర్ 1 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 3 నుంచి 15 వరకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానుండడంతో మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ 100 మీటర్ల ప్రాంగణంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తహసీల్దార్ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలేవరు గుమిగుడుతూ తహసీల్దార్ కార్యాలయ పరిసరాల చుట్టూ తిరుగొద్దని ఆయన సూచించారు.

సిర్పూర్(టీ): వెంకట్రావ్‌పేట్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న మండల బీఆర్ఎస్ నాయకులు

చింతలమానేపల్లి:లంబాడిహెట్టిలో గడపగడపకూ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోనప్పను మరోసారి గెలిపించాలి

బెజ్జూర్ మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిర్పూర్(టీ), నవంబర్ 1: సిర్పూర్ ఎమ్మెల్యేగా మరోసారి కో నేరు కోనప్పను గెలిపించాలని మండల బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని వెంకట్రా వ్‌పేట గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో సిర్పూర్(టీ) నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను గెలిపించాలని ఓటర్లను బీఆర్ఎస్ నాయకులు కోరారు. నాయకులు యదగిరి బ్రహ్మయ్య, కీజర్‌హుస్సేన్, సుహేల్ అహ్మద్, ఈర్ల సత్యనారయణ, బొమ్మన శ్రీనివాస్, నజర్ హుస్సేన్, మోయిజ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

● కౌటాల, నవంబర్ 1: రోజురోజుకూ బీఆర్ఎస్ ప్రచారం జోరందుకుంటున్నది. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. మండల కేంద్రంలో బుధవారం సర్పంచ్ వొజ్జల మౌనిష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రచారం గడపగడపకూ నిర్వహించారు. మండల కేంద్రంలో ఇంటింటికీ, దుకాణాలు, ఇలా ఎక్కడ వీలైతే అక్కడకు వెళ్లి ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తున్నారు. మండలంలో తెలంగాణ రాక ముందు పరిస్థితి, తెలంగాణ ఏర్ప డ్డ తరువాత పరిస్థితిని ప్రజలకు వివరిస్తున్నారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మండలాన్ని ఎలా అభివృద్ధి చేశారు? ఎంత మందికి సహాయం అందించారు? ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ఎలా సేవ చేస్తున్నారు ఇలా అనేక రకాలుగా ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదే విధంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. కో ఆప్షన్ సభ్యుడు అజ్మత్ అలీ, ఉపసర్పంచ్ తిరుపతి, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండలాధ్యక్షుడు రవీందర్ గౌడ్, బీఆర్ఎస్ నా యకులు గట్టయ్య, డబ్బా బాపు, రమేశ్, బీఆర్ఎస్ కార్యకర్త లు, నాయకులు, కోనప్ప అభిమానులు ఉన్నారు.

● చింతలమానేపల్లి, నవంబర్ 1: బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం మండలంలో జోరుగా కొనసాగుతోంది. మండల కేంద్రంతో పాటు లంబాడిహెట్టి, బారెపల్లి గ్రామాలలో ఎంపీపీ డుబ్బుల నానయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నానయ్య ఆయా గ్రామ పంచాయతీల్లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ప్రతీ కార్యకర్త గ్రామాల్లో ప్రతి ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరించాలని నాయకులకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు డుబ్బుల వెంకయ్య, ఎంపీటీసీ ధన్‌రాజ్, హరిలాల్, బాలు, రూప్‌లాల్, శ్యాంలాల్, వసంత్,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

● బెజ్జూర్, నవంబర్ 1 : సిర్పూర్ ఎమ్మెల్యేగా కోనేరు కోనప్ప గెలుపుకోసం మండల బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఆయా గ్రామాల్లో పర్యటించి ఇంటింటా ప్రచారం చేశారు. గత పదేళ్లుగా సంక్షేమ పథకాలతో జరిగిన అభివృద్ధి తీరుతో పాటు కేసీఆర్ భరోసాతో జరుగనున్న అభివృద్ధి తదితర వివరాలతో ప్రజల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సిడం సకారాం, సీనియర్ నాయకులు డోకె వెంకన్న, కో-ఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, నాహెర్ అలీ, కొట్రంగి రామకృష్ణ, పుల్లూరి సతీశ్, కుంరం హన్మంతు, కొడప విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

● పెంచికల్‌పేట్, నవంబర్1: ప్రజానాయకుడు, అన్నప్రదాత సిర్పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మరోసారి గెలిపించుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతి పేర్కొన్నారు. మండలంలోని చేడ్వాయి గ్రామంలో పలు గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కోనేరు కోనప్పను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జాజిమొగ్గ శ్రీనివాస్,దరి సుజాత శ్రీనివాస్,దుర్గం రాజన్న, సంజీవ్, సుధాకర్ , చంద్రమౌళి,ఎంపీటీసీ రాజన్న, మండల కో ఆప్షన్ సాజిత్, నాయకులు సముద్రాల రాజన్న, సదాశివ్, బండు, వెంకటాచలం, ఎస్కే బాబు, సత్యనారాయణ యువకులు అనిల్, మల్లయ్య, తాజ్ ,రాజేశ్, మహేశ్, సురేశ్ పాల్గొన్నారు.

కౌటాల: కౌటాలలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

పెంచికల్‌పేట్ : చేడ్వాయిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నగదు, మద్యం పట్టివేత

సిర్పూర్(టీ), నవంబర్ 1 : మండలకేంద్రంలోని పలు కిరాణ దుకాణాల్లో బుధవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మండలకేంద్రానికి చెందిన అశోక్, కిషోర్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించగా, వారి వద్ద మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు కాగజ్‌నగర్ ఎక్సైజ్ సీఐ మంగమ్మ పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ కిషన్, సిబ్బంది పాల్గొన్నారు.

● సిర్పూర్(టీ), నవంబర్ 1 : మండలంలోని హడ్కులీ అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద సరైన ఆధారాలు లేని రూ. 1లక్ష 33వేల 600ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ దీకోండ రమేశ్ పేర్కొన్నారు. ఎస్ఐ తెలిపిన ప్రకారం.. చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన కుమ్మరి అంజయ్య ఏలాంటి ఆధారాలు లేకుండా నగదును తీసుకెళ్తుండగా నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సిర్పూర్(టీ): స్వాధీనం చేసుకున్న నగదుతో ఎస్ఐ రమేశ్